చంద్రబాబును నమ్మితే రాష్ట్రం సర్వనాశనం

ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు



సీతంపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న కంబాల జోగులు

నక్కపల్లి : అవ్వాతాతల ఉసురుపోసుకుంటున్న చంద్రబాబును నమ్మి ఓట్లేస్తే రాష్ట్రం నాశనమవుతుందని వైఎస్సార్‌సీపీ పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. శుక్రవారం ఆయన ఉపమాక, సీతంపాలెం, పెద దొడ్డిగల్లు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అవ్వా తాతలు, మహిళలు,చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. పలువురు అవ్వాతాతలు, బాబూ ఈ నెల పింఛను బ్యాంకులో వేసేరంట అక్కడకెళ్లి తెచ్చుకోమంటున్నారు.. ఇంత ఎండలో ఎలా వెళ్తాం నాయనా సెంద్రబాబుకు ఏ మాయరోగం వచ్చిందో మాలాంటి ముసలోళ్లపై కక్ష కట్టేసి ఏడిపించేత్తన్నాడు అని కన్నీటి పర్యంత మయ్యారు. వారి నుద్దేశించి కంబాల జోగులు మాట్లాడుతూ అవ్వాతాతల ఉసురు చంద్రబాబుకు తప్పకుండా తగులుతుందన్నారు. వలంటీర్లు పింఛన్లు ఇంటికెళ్లి ఇవ్వకుండా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి అడ్డుకున్నారన్నారు. ఇందుకు చంద్రబాబు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అవ్వాతాతలను ఇబ్బంది పెట్టడం పైశాచిక చర్య అన్నారు. ఇటువంటి వ్యక్తి అధికారంలోకి వస్తే రాష్ట్రం నాశనమవుతుందన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే జగనన్న ఇస్తున్న పథకాలన్నీ రద్దు చేస్తారన్నారు. ఇప్పుడు ఇచ్చే పింఛను అడ్డుకున్న వ్యక్తి నాలుగు వేలు పింఛను ఎలా ఇస్తాడని ప్రశ్నించారు. ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. సంక్షేమం అందించే జగనన్న కావాలో పథకాలు అడ్డుకునే చంద్రబాబు కావాలో నిర్ణయించుకోవాలన్నారు. కేవలం అధికారంలోకి రావడం కోసమే చంద్రబాబు సాధ్యం కాని హామీలు ఇస్తున్నాడన్నారు. చంద్రబాబుకు మాట నిలకడ లేదన్నారు. జగనన్న మాట ఇచ్చాడంటే ఎన్ని ఇబ్బందులు వచ్చినా నెరవేరుస్తారన్నారు. ప్రస్తుతం ఇచ్చే పథకాలన్నీ మరో ఐదేళ్లు కొనసాగిస్తానని చెప్పారన్నారు. ఈ ప్రచారంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, జెడ్పీటీసీ కాసులమ్మ, పీఏసీఎస్ అధ్యక్షులు పాపారావు, తాతబాబు, సర్పంచ్‌లు నాగ అప్పలరాజు, ఎంపీటీసీలు గొర్ల గోవిందు, కొల్నాటి బుజ్జి, మనబాల దేముళ్లు, జిల్లా స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు కొప్పిశెట్టి హరిబాబు, పార్టీ సీనియర్ నాయకులు తాతారావు, రవి, నూకతాత పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు కంబాల జోగులు ఎన్నికల ప్రచారం ఇలా...

కోటవురట్ల : మండలంలోని పలు గ్రామాలలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 7.30 గంటలకు రాజుపేట, 8.30 గంటలకు చౌడువాడ, 9.30గంటలకు టి.జగ్గంపేట, 10.30గంటలకు తిమ్మాపురం, 11.30 గంటలకు పి.గొట్టివాడ, మధ్యాహ్నం 12 గంటలకు కె.గొట్టివాడ, 12.30గంటలకు అల్లుమియ్యపాలెం, తిరిగి సాయంత్రం 4 గంటలకు గూడెపులోవ, 5 గంటలకు రామచంద్రపురం, 6 గంటలకు పందూరు గ్రామంలోను ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

రంజు భలే తాటి ముంజు



కైలాసపట్నంలో తాటి ముంజులను ఆస్వాదిస్తున్న జనం

కోటవురట్ల : సూరీడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం 9 గంటల నుంచే ఉష్ణోగ్రతలు పెరిగి తీవ్ర వడగాడ్పులు వీస్తున్నాయి. రహదారులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఉష్ణ తాపం నుంచి గట్టెక్కేందుకు శీతల పానీయాలతో పాటు కొబ్బరి బొండాలకు మంచి గిరాకీ ఏర్పడింది.పల్లెల్లో తాటి ముంజులు తినేందుకు పిల్లల నుంచి పెద్దల వరకు పోటీ పడుతున్నారు. కాసేపైనా పచ్చని చెట్ల కింద సేదతీరి తాటిముంజులు తింటే వడదెబ్బ నుంచి బయటపడవచ్చని భావిస్తున్నారు. దాంతో తాటిముంజులు కొట్టేవారికి మంచి డిమాండ్ వచ్చింది. బంధుమిత్రులు, స్నేహితులతో కలిసి తాటిముంజులు తింటూ పల్లె వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తున్నారు.

తాగునీటి ఇబ్బందులు నివారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సత్యనారాయణ

మాకవరపాలెం : వేసవిలో ఎక్కడా తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ ఆదేశించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎక్కడా ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడకూడదన్నారు. అలాగే ఉపాధి పనులు జరిగే ప్రాంతాల్లో తాగునీరు, నీడకు టెంట్లు వేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి, ఎంపీడీవో చంద్రరావు, ఎంఈవో జాన్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



గన్నవరం మెట్ట వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న అధికారులు

నాతవరం : నర్సీపట్నం తుని మధ్య ఆర్అండ్‌బీ రోడ్డు గన్నవరం మెట్ట వద్ద ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. ఈ ప్రాంతం రెండు జిల్లాల సరిహద్దు కావడంతో పోలీసులతో పాటు ఇతర ఎన్నికలు విధుల్లో ఉన్న అధికారులు సంయుక్తంగా శుక్రవారం వాహనాల తనిఖీలు చేశారు. ఆర్టీసీ బస్సులు సైతం తనిఖీలు చేశారు. పోలింగ్ సమయం దగ్గర పడడంతో మద్యం, డబ్బులు రవాణా జరుగుతుందనే కారణంతో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు వాహనాలు తనిఖీలు చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే గణేష్ ప్రచారం

గొలుగొండ : మండలంలో చీడిగుమ్మల, ఎర్రవరం, పాకలపాడు, పుత్తడిగైరంపేట, రావణాపల్లి, కొమిర, గుండిపాల పంచాయతీల్లో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శనివారం సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు.

చంద్రబాబు మేనిఫెస్టోలో విద్య, వైద్యం ఊసేది...



గుడివాడ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

ఎస్.రాయవరం : పేద ప్రజలకు వైద్యం, విద్య అవసరం లేదా చంద్రబాబూ! మేనిఫెస్టోలో పెట్టలేదు...అని ఎమ్మెల్సీ, పాయకరావుపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వరుదు కల్యాణి అన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులుకు మద్దతుగా మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎస్.రాయవరం, రేవుపోలవరం, గుడివాడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి అడ్డురోడ్డు క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే మహిళల పాత్ర ఎంతో అవసరమని, ఈ మేరకు ప్రతి పథకం జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పేరిట అమలు చేశారన్నారు. భవిష్యత్‌లో వైద్యం కోసం చింత లేకుండా ఆరోగ్యశ్రీ పథకం రూ.25 లక్షల వరకు పెంచారన్నారు. నాడు నేడు పథకం కింద కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించారన్నారు. ఇవన్నీ మరింత సమర్థంగా అమలు జరగాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మండల మహిళా నాయకులు బొలిశెట్టి శారదాకుమారి, ఎంపీపీ లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఉమాదేవి, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ అప్పన్న, గుడివాడ సర్పంచ్ శ్రీనుబాబు, మండల యూత్ అధ్యక్షుడు వెంకటరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీపతిరాజు, అచ్యుత రామరాజు, సింహాద్రియాదవ్ పాల్గొన్నారు.

చంద్రబాబు, అయ్యన్నను నమ్మొద్దు



ఎమ్మెల్యే గణేష్‌కు హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు



ఉత్సాహంగా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నాతవరం : రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు, అయ్యన్నపాత్రుడు చెప్పే మాయ మాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. మండలంలో శుక్రవారం రాత్రి వై.బి.పటన్నం, గన్నవరం, వై.బి.అగ్రహారం వి.బి.అగ్రహారం, మన్యపురట్ల, లింగంపేట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయా గ్రామాల్లో మహిళలు గణేష్‌కు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014లో చంద్రబాబు అమలు కాని హామీలిచ్చి అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచారన్నారు. ఇప్పుడు మళ్లీ అదే బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు అండ్‌కో తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన జగన్‌మోహన్‌రెడ్డిని అయ్యన్న నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని, ఎంత వరకు న్యాయమనేది మీరే ఆలోచించాలన్నారు. 2019లో మేం చెప్పింది అమలు చేసి చూపించాం.. ఇప్పుడు కూడా మా నాయకుడు చేయగలిగిందే మేనిఫెస్టోలో పెట్టారని అన్నారు. ప్రజల నుంచి వైఎస్సార్‌సీపీకి వస్తున్న అదరణ చూసి అయ్యన్నపాత్రుడుకి ఓడిపోతామన్న భయం పట్టుకుందన్నారు. అయ్యన్న పెద్ద కుమారుడు గ్రామాల్లో తిరిగి మా పార్టీ నాయకులను బెదిరిస్తున్నాడన్నారు.

అయ్యన్నపాత్రుడు పలుమార్లు మంత్రిగా పనిచేసి వందలాది కోట్లు దోచుకున్నారు తప్ప ఈ ప్రాంతానికి చేసింది శూన్యమన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అన్ని రకాలు సేవలు గ్రామంలోనే అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పైల సునీల్, గన్నవరం పీఏసీఎస్ పర్సన్ ఇంచార్జి వరహాలబాబు, మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సర్పంచులు సత్యవేణి, బొడ్డు సత్యనారాయణ, కోసూరి విజయ్, బాబ్జీ, లోకవరపు రాము, తలు పులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ముత్తా శివాజీరెడ్డి, సత్యనారాయణ, ప్రకాశరావు, దేవాడ శ్రీను నర్సీపట్నానికి చెందిన చిన్న పిల్లల వైద్యులు పి.లక్ష్మీకాంత్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు పైల పోతురాజు, శిరుసుపల్లి నర్సింగరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఉలబాల శ్రీను పాల్గొన్నారు.

పకడ్బందీగా హోమ్ ఓటింగ్

• రిటర్నింగ్ అధికారి జయరాం



హోమ్ ఓటింగ్ మెటీరియల్‌ను అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి జయరాం

నర్సీపట్నం : అసెంబ్లీ పరిధిలో పకడ్బందీగా హోమ్ ఓటింగ్ జరుగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్.వి.జయరాం తెలిపారు. హోమ్ ఓటింగ్ మెరియల్‌ను ఎన్నికల సిబ్బందికి రిటర్నింగ్ అధికారి అందజేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎలక్షన్‌కు సంబంధించి పోలింగ్ బూత్‌కొచ్చి ఓటు వేయలేని వృద్ధులు, నిస్సహాయులు, వికలాంగుల కోసం శుక్రవారం నుంచి హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించామన్నారు. అసెంబ్లీ పరిధిలో 252 మంది హోమ్ ఓటర్లు ఉన్నారన్నారు. వారి ఇంటి వద్దకే ఎలక్షన్ సిబ్బంది బ్యాలెట్ పేపర్లు తీసుకువెళ్లి ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. అత్యవసర విభాగాలకు చెందిన ఆర్టీసీ ఉద్యోగులు, మెడికల్ అధికారులు, సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా నర్సీపట్నం అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటింగ్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సెంటర్ వద్ద పైన సూచిన వారు ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. ఈ నెల 6,7,8 తేదీల్లో ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 4, 5 తేదీల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ఓటర్లు సహకరించాలని రిటర్నింగ్ అధికారి జయరాం విజ్ఞప్తిం చేశారు.

గణేష్‌కు ఓటేస్తే మరింత అభివృద్ధి



గణేష్ ఓటు వేయమని ఓటరుకు కరపత్రం అందజేస్తున్న అన్నపూర్ణ

నర్సీపట్నం : ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు ఓటేస్తే మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని 23వ వార్డు ఇన్‌చార్జి కణితి అన్నపూర్ణ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తు ఉన్న కరపత్రాన్ని అందజేసి ఎమ్మెల్యే గణేష్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. నిత్యం ప్రజలకు అందుబాటు ఉండే గణేష్‌కు మద్దతు తెలియజేయాలని కోరారు. అయ్యన్నపాత్రుడు, ఆయన కుటుంబం ఎన్నికలు వస్తేనే కనిపిస్తున్నారని, సాధారణ రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉండరని అన్నపూర్ణ ఓటర్లకు వివరించారు. ఆమె వెంట ఆరుగుల్ల రాజుబాబు, డి.వి.సత్యనారాయణ, వాసు తదితరులు పాల్గొన్నారు.

'గడప గడప'లో వైఎస్సార్‌సీపీ విస్తృత ప్రచారం



మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శారదాకుమారి తదితరులు



కొరుప్రోలు ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని చెబుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఎస్.రాయవరం : ప్రతి కుటుంబానికి వచ్చిన సంక్షేమ అభివృద్ధి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ మండల మహిళా నాయకులు , మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి అన్నారు. మండల కేంద్రంలో రెండు రోజులుగా గడపగడపకు వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులును గెలిపించాలని కోరారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కొరుప్రోలు గ్రామంలో పీఏసీఎస్ చైర్‌పర్సన్ చేకూరి శ్రీరామచంద్రరాజు ప్రచారం నిర్వహిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులును గెలిపించి, సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు గెలిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు కొణతాల శ్రీనివాసరావు, నాయకులు కుర్రా కాశి, నక్కా నాగేశ్వరరావు, పోలవరపు సత్యనారాయణ, ఎంపీటీసీ బైపా శ్రీనువాసరావు పాల్గొన్నారు.

గిడుతూరులో ఎమ్మెల్యే సతీమణి ప్రచారం



గిడుతూరు ప్రచారంలో పాల్గొన్న కళావతి, నాయకులు

మాకవరపాలెం : మండలంలోని గిడుతూరులో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ సతీమణి కళావతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక పార్టీ నేతలు మూకల బాలకృష్ణ, శీరంరెడ్డి అప్పలనాయుడుతో కలసి శుక్రవారం రాత్రి ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ గుర్తులతో కూడిన పత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి ఉమాశంకర్‌గణేష్‌తో పాటు అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. సంక్షేమ పథకాలను అన్ని వర్గాల వారికి అందించిన సీఎం జగన్‌ను మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయ కన్వీనర్ రమణ, పెట్ల భద్రాచలం, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు నాయుడు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే సంక్షేమం..



పాములవాకలో ఫ్యాను గుర్తుపై ఓటెయ్యాలని కోరుతున్న, నాయకులు

కోటవురట్ల: పల్లెల్లో ఎన్నికల ప్రచారాలు జోరందుకున్నాయి. వైఎస్సార్ సీపీ అభ్యర్థి కంబాల జోగులు గెలుపుకోసం ఆ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలో కె.వెంకటాపురంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, పాములవాకలో మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కంబాల జోగులు, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించుకోవాలని కోరారు. అవ్వా తాతలకు ఇంటికే పింఛను అందాలన్నా, చిన్నారులకు బంగారు భవిత కావాలన్నా, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నా మళ్లీ జగనన్ననే సీఎంగా చేసుకోవాలని కోరారు. పొరపాటున, మోసపోయి చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమం ఆగిపోతుందన్నారు.

కోటవురట్ల : కె.వెంకటాపురంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, పాములవాకలో మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కంబాల జోగులు, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించుకోవాలని కోరారు. అవ్వా తాతలకు ఇంటికే పింఛను అందాలన్నా, చిన్నారులకు బంగారు భవిత కావాలన్నా, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నా మళ్లీ జగనన్ననే సీఎంగా చేసుకోవాలని కోరారు. పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమం ఆగిపోతుందన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి రెండు ఓట్లు



పాయకరావుపేటలో ప్రచారం నిర్వహించిన నాయకులు



పాల్తేరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పాయకరావుపేట : మండలంలో పాయకరావుపేట, పాల్తేరు, సత్యవరం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం జోరుగా ఎన్నికల ప్రచారం సాగించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపించుకోవాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కంబాల జోగులు, అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా బూడి ముత్యాల నాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. పాయకరావుపేటలో జెడ్పీటీసీ లంక సూరిబాబు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా ప్రచారం నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి మహేష్, పట్టణ యూత్ అధ్యక్షుడు పిరాధి రాజు, పార్టీ పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షుడు డి.నానాజీ, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి వేమగిరి లక్ష్మణ్, నాయకులు నాగరాజు, జగతా శ్రీను, నాగసూరి, గౌరీశంకర్, వీరబాబు, సత్తిబాబు, బొడ్డా శ్రీదేవి, సీతారత్నం పాల్గొన్నారు.

పాయకరావుపేట : పాల్తేరు గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దేవవరపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు వైఎస్సార్‌సీపీ గెలుపు కోరుతూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. మే 13 న జరుగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కోరుతూ బ్రోచర్లను ఓటర్లకు అందించారు.